ప్లాట్ వేలం

బాగా అభివృద్ధిచెందిన చిక్కడపల్లి ప్రాంతములో హోటల్ స్వరాజ్య సమీపమున 2 రోడ్లు కలియుచోటగల ప్లాట్ వైశాల్యం 405 చ. గ. గల దానిని 4-11-62 ఆదివారం ఉ॥ 10-0 గం॥ తుది వేలంలో అమ్మబడును.

కమర్ అండ్ కంపెనీ ఆక్షనీర్స్
హరిజాలి, 28-2-540.

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

మరల వేలం అమ్మకం

మొదలు కొనియున్న శ్రీనివాసరెడ్డి తన అగ్రిమెంటును నిర్వహించనందున సుల్తాన్ బజార్ రామ్‌కోట్ పౌరసప్లాయి కొద్దిదూరమున చిందర్ కళాభవన్ వెనుక నెం. 4-2-812 నుండి 815 వరకు రెండం తస్తుల బిల్డింగు తిరిగి 21-10-1962 ఆదివారం ఉ॥ 10-0 గం॥ తుదివేలంలో అమ్మబడుచున్నది.

సంప్రదించండి:
ఆంధ్ర జనత ఆక్షనీర్స్
సుల్తాన్ బజార్, బడిచావిడిరోడ్, ఆఫీసు నెం: 4-2-92.

సంపుటి 15 • సంచిక 270 • * హైదరాబాద్ శుక్రవారం 19-10-62 * • 4 పేజీలు 7 నయాపైసలు

నేఫా పరిస్థితిపై ఉన్నతస్థాయి పరిశీలన

చైనా ఆక్రమితభూభాగాల ఆకాశ పరిధి గూర్చి స్పష్టీకరణ

యుద్ధ పరిధిని విస్తరించినచో ఆబాధ్యత చెనాదే కాగలదని ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

నేఫా ప్రాంతపరిస్థితిని నేడు కేంద్రప్రభుత్వం ఉన్నతస్థాయిలో చర్చించిందని రక్షణ మంత్రి కృష్ణమేనన్ సరిహద్దు పరిస్థితిని మంత్రి మండలికి వివరించారని భావింపబడుతున్నది.

విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి ఒకరు భారత విమానాలు ఎప్పుడూ చైనా వాయుపరిధిలో ఎగురలేదని అట్టి ప్రశ్నే ఉత్పన్నంకాలేదని చైనా అక్రమంగా బలప్రయోగము ద్వారా భారతభూభాగంలోకి పటహద్దులోని కొన్ని ప్రాంతాలలో చొచ్చుకొని వచ్చిందని అట్టి ప్రాంతం మనదయినందున ఆ వాయుపరిధిలో మన విమానాలు విహరించే హక్కు మనకు ఉన్నదని పృష్టంచేశారు.

తన వాయు పరిధిలోనికి వచ్చే భారత విమానాల కూల్చివేయడమో లేక దింపి వేయడమో చేయగలనని ఈమధ్య చైనా చేసిన ప్రకటనపై ఈ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ చైనాబలవంతముగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఉద్దేశించి ఇలా అని ఉండకపోవచ్చని ఒకవేళ్ళ ఆ దృష్టితోనే ఈ ప్రకటన చేయబడినప్పటికీ చైనా ప్రభుత్వము తన దురాక్రమణను భారత వాయుపరిధికి గూడా విస్తరిస్తున్నదని తలచవలసి రాగలదన్నారు.

చైనాతోగల ఘర్షణ పరిధిని భారతప్రభుత్వం విస్తరించదలచలేదు లేదని ఒకవేళ్ళ చైనాయే అందుకు దిగే పక్షంలో ఆబాధ్యత భారత ప్రభుత్వంపై ఉండబోదని ఈ ప్రతినిధి స్పష్టంచేశారు.

నేఫా ప్రాంత పరిస్థితి

ఢోలా సైనిక స్థావర ప్రాంతంలో రెండు చోట్ల గత రాత్రి భారత సైనికులపై చైనీయులు కాల్పుల జరిపారని నేడు అధికారికంగా తెలుపబడింది.

భారత సైనికులు చైనీయులపై ప్రతిగా కాల్పుల జరిపారు. భారత సైనికుల వైపు ఎట్టి నష్టం జరుగలేదు. చైనీస్ సైనికుల వైపు ఎవరైనా గాయపడినదీ లేక మరణించినదీ తెలియరాలేదు.

నవ చైనా వార్తాసంస్థ ఆరోపణ

పెకింగ్, అక్టోబర్ 18

మక్ మోహన్ రేఖ ఉత్తరాన గల చైనా ప్రాంతమగు చెకాంగ్ చైన భారత సైన్యము చొచ్చుకొని వచ్చి కెచిలాంగ్ నదిపొడవునా కేంద్రీకృతమవుతున్నదని ఈ ప్రదేశములో గల చైనా సరిహద్దు గస్తీ దళాలపై గత 24 గంటలలో పెక్కుదాడుల చేసిందని నవ చైనా వార్తాసంస్థ నేడు ఆరోపించింది.

పూర్తిగా సాయుధమైన భారత దళాలు హోటుంగు కనుమపాంగు కాంగు టింగుల మధ్యనేరి చైనా సరిహద్దు గస్తీ దళాలపై దాడుల చేయడానికి నదిని దాట ప్రయత్నపడినవని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

దేజావో బిడ్డివద్ద చైనా స్థావరాలపై భారత సైనికులు రాత్రి అంతా కాల్పుల జరిపారట. మరికొన్ని స్థలాలలోగూడా దాడుల చేశారట. భారత అధికార వర్గం చేసిన ఏర్పాట్లు ప్రధాని నెహ్రూ ఆదేశాల అనుసరించి చైనా భూభాగమునుండి చైనా సరిహద్దు సైనికులను తొలగించడానికి భారత సైనికులు ఈదాడుల ప్రారంభించారని ఈవార్తాసంస్థ తెలుపుతున్నది.

ధరల పెరుగుదలను అరికట్టే సమస్య

ప్లానింగ్ కమిషన్ ద్వివిధ సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

కాటన్ సైల్ మిల్లులకు ముతక రకం వస్త్రం ఉత్పత్తికి కోటా నిర్ణయించాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది

అభివృద్ధివర్గాల అనుసరించి ప్లానింగ్ కమిషన్ సాధారణ వినియోగ వస్తువుల పెరుగుదలకు చేసిన సూచనలలో ఇదిఒకటి. ఈమధ్య పులెస్ వస్త్రాల ధరలు పెరిగినందున వీని ధరల పెరుగుదల అరికట్టేందుకు గూడా ప్లానింగ్ కమిషన్ కొన్ని సూచనలు చేసింది.

ఇంకా కమిషన్ ఆహార ధాన్యాలు పప్పులు ఔషధాల ధరలగూర్చి చేసిన సూచనలు త్వరలో కేంద్ర మంత్రి మండలి పరిశీలనకు వచ్చే వారం వస్తాయి. ప్లానింగ్ కమిషన్ పంచవార్షిక ఆహారంలో ఉపయోగించే మాసెలు కాగితం పిల్లల ఆహార పదార్థాలు కిరసనాయిల్ వగయిరా సరుకుల ధరల గూర్చి గూడా విచారణ చేసి తగు సూచనలచేస్తుంది. వీనిధరలు పెరగకుండా స్థిరీకరించేందుకు ప్రయత్నం జరుగుతుంది.

కమిషన్ సూచనలు రెండు విధాలా ఉంటాయి. ఒకటి ప్రస్తుతధరల పెరుగుదల ధోరణిని అరికట్టడం. రెండవది చేపలు మాంసం గ్రుడ్లు పండ్లులాంటి వివిధసరుకుల ఉత్పత్తిని పెంచి ధరలు తగ్గేలాచేయడం; ఇది దీర్ఘకాలికమైనది.

.....

వరంగల్ ఆయుర్వేద విద్యార్థుల దీక్షా విరమణ

వరంగల్, అక్టో 18

హైదరాబాదులోని శుద్ధ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు జరుపుతున్న ఆందోళన పానుభూతి సూచకముగా గతఐదురోజులనుండిగిరళనడీక్ష బూనిన స్థానిక ఆనంతలక్ష్మీఆయుర్వేద వైద్యకళాశాల విద్యార్థులు శ్రీరామ మోహన్ రావు, కె. రాధాకృష్ణరావు తురోజు తెలంగాణాప్రాంతీయ సంఘ అధ్యక్షుని హామిపై తమ దీక్షను విరమించారు.

ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ పాయగ్రివాచారి ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమస్యను ప్రాంతీయ సంఘం తుల్లముగా విచారించి సంతృప్తికరంగా పరిష్కారం చేయగలదని తెలిపారు.

నమితి కార్యదర్శిగా యుధాంట్

5 యేండ్లకన్నా తక్కువ కాలానికి యెన్నుకునేందుకు రష్యా సుముఖత

న్యూయార్కు, అక్టో 18

యుధాంట్ ను 5 యేండ్లకన్నా తక్కువ కాలానికి సమితి ప్రధాన కార్యదర్శిగా యెన్నుకొనుటను పరిశీలించగలమని రష్యా సూచన ప్రాయంగా అన్నట్లు తెలిసింది.

సోవియట్ కూటమి, పశ్చిమ దేశాలు, తటస్థ దేశాలకు చెందిన ముగ్గురి చేతుల్లో సమితి అధికారముండాలని రష్యా ఇంతకుముందు చేసిన ప్రతిపాదనను గూర్చి చేర మాడుచున్నదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

భద్రతా మండలి కార్యదర్శి యెన్నికను పరిశీలించుటకు వచ్చే మాసం సమావేశమగుచున్నది.

గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారం సమూనా

లెనిన్‌గ్రాడ్ నిపుణులు సిద్ధం చేసినట్లువార్త

మాస్కో, అక్టోబర్ 18

సంవత్సరానికి 2 మిలియన్ టన్నుల ఉత్పత్తి శక్తిగల నూనెశుద్ధికర్మాగార సమూనాను లెనిన్‌గ్రాడ్ ప్రవీణులు పూర్తిచేశారు. రష్యా సహాయంతో యీ కర్మాగారం గుజరాత్‌లో నిర్మింపబడుతుంది.

అల్జీరియా-క్యూబా దౌత్య సంబంధాలు

రెండు దేశాల ప్రధానులమధ్య అంగీకారం

హవానా, అక్టో 18

అల్జీరియా – క్యూబాదేశాలమధ్య దౌత్యసంబంధాలు వెలకొల్పుకొనాలని రెండు దేశాల ప్రధానులు మొహమ్మద్ బెన్ బెల్లా, ఫిడెల్ కాస్ట్రో అంగీకారానికి వచ్చినట్లు వేడిచట విడుదలైన సంయుక్త ప్రకటనలో యుంది. కాస్ట్రో అల్జీరియాను దర్శించుటకుగూడ అంగీకరించాడట. కాని తేదీ నిర్ణయం జరుగలేదు. అల్జీరియాను దర్శించిన తర్వాత బెన్ బెల్లా గత రాత్రి న్యూయార్కు చేరాడు.

.....

గురజాడ శతతమ జయంతి ఉత్సవాలసందర్భంగా, హైద్రాబాదు మహిళా నిశేషన్ వారు నేటి సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో గురజాడ రచనలమీద గోష్ఠి ఏర్పాటు చేస్తున్నారు. గోష్ఠిలో న్యాయ సమాచారశాఖ మంత్రి శ్రీ వి.వి. నరసింహారావు అధ్యక్షుడుగా, డా॥ గిడుగు వెంకట సీతాపతి, శ్రీలోయిశీమన్న, శ్రీగోరాశాస్త్రి, శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య ఉపన్యాసకులుగాను పాల్గొంటారు. సమావేశానంతరం మహిళా నిశేషన్ వారు మహాకవి గురజాడ వారి "కన్యక"ను సంగీతనృత్య రూపకంగా ప్రదర్శిస్తారు.

భారత, రుమేనియా దేశాలు

శాంతి శాముక దేశాలని రెండు దేశాల అధ్యక్షుల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 18

ప్రపంచంలో యుద్ధమును విచారించి, శాంతిని నెలకొల్పుట పట్ల తమ దేశాలు మిక్కిలి శుతూహలము కలిగియున్నవని భారత, రుమేనియా అధ్యక్షులు నిన్న యిచట ప్రకటించారు.

యుద్ధము మానవాళి కంతటికి శత్రువు. దానిని రూపుమాపాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

"శాంతిఅన్నిటికన్నా ప్రియమైనది. ప్రపంచ ప్రజలంతా దానిని కాంక్షిస్తారు" అన్నాడు రుమేనియా అధ్యక్షుడు జార్జే జార్జియుదెజ్.

గత రాత్రి రుమేనియా అధ్యక్షుని గౌరవార్థం విందేర్పాటు చేయబడింది.

శ్రీనగర్‌కు ఉపరాష్ట్రపతి రాక

శ్రీనగర్, అక్టోబర్ 18

కాశ్మీరులో మూడురోజుల పర్యటనకయి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ యిక్కడికి నేడు వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో 18 గ్రామీణ పారిశ్రామిక వాడలు

యేర్పాటు అవుతాయని రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనర్సయ్య వెల్లడి

మద్రాస్, అక్టో 18

తృతీయ పంచవర్షప్రణాళిక పూర్తి అయ్యేసరికి ఆంధ్రప్రదేశ్‌లో 18 గ్రామీణ పారిశ్రామిక వాడలు నెలకొల్పబడతాయని ఆంధ్ర ప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి యిక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఏపారిశ్రామిక వేత్తయినా తన స్వంత వినియోగానికివిద్యుచ్ఛక్తి నివినియోగించుకొనదలిస్తే దానికి రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తుందని యీ సందర్భంలో కేంద్రప్రభుత్వం యేమైనా అభ్యంతరం చెబితే కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పుటకు రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తుందని అవసరమైతే న్యాయం కొరకు కేంద్రంతో పోట్లాడుటకు కూడ తయారుగా వుంటుందని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనర్సయ్య యిక్కడ తెలియజేశారు.

ఆయన యిక్కడ ఆంధ్ర వాణిజ్య మండలిలో జరిగినసభలో ప్రసంగిస్తూ పరిశ్రమలు విద్యుచ్ఛక్తిని దుబారాగా వాడుకోడానికి ప్రభుత్వం అనుమతించదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత వున్నా పరిశ్రమలకు వాటి అవసరాలకు సరిపోయినంత విద్యుచ్ఛక్తి వాడుకోడానికి అవకాశం కల్పించ బడిందని లఘుపరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీనర్సయ్య చెప్పారు. ఆంధ్రలో రెండు మూడేండ్లవ్యవధిలో విద్యుత్ కొరత తీరగలదన్నారాయన రాష్ట్రాన్ని శీఘ్రగతిని పారిశ్రామికంగా అభివృద్ధిచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతోకృషి చేస్తున్నదని పేర్కొంటూ పరిశ్రమలు నెలకొల్పే విషయంలో రాష్ట్రప్రభుత్వం అవలంబించిన వైఖరిని వివరించారు.

రాష్ట్ర అమ్మకపు సన్నులచట్టం సవరింపువల్ల వాణిజ్యపరులకు హాని జరుగకుండా చూడబడుతుందని ఆయన హామీ యిచ్చారు.

నీరా నుండి పంచదార ఉత్పత్తి

నూజివీడు రేపల్లెలలో యంత్రాల ఏర్పాటుకు నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 18

నీరా నుండి పంచదార ఉత్పత్తి; నీరా పాలసీపై భవిష్యత్తు గూర్చి నేడు సెక్రెటరియట్‌లో జరిగిన సమావేశంలో చర్చింపబడింది. ఈ సమావేశానికి ఎగ్జైజు మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. కృష్ణా జిల్లాలోని నూజివీడులోను గుంటూరు జిల్లాలోని రేపల్లెలోను నీరా నుండి పంచదార తయారు చేసే యంత్రాలు నెలకొల్ప బడుతవి. ఇవి ఖాదీ గ్రామ పరిశ్రమలబోర్డుచేర్యహింపబడుతవి.

సర్దార్ పటేల్ శిలా విగ్రహావిష్కరణ

వచ్చే జనవరి 26 న జరిగే సూచన

హైద్రాబాద్, అక్టో 18

సర్దార్ వల్లభాయ్ పటేల్ శిలా విగ్రహం పబ్లిక్ గార్డెన్సుకు ఎదురుగా నున్న ట్రాఫిక్ ఐలెండులోవచ్చే రిపబ్లిక్ దినోత్సవంనాడు (1963 జనవరి 26న) ఆవిష్కరించబడుతుంది. నగర డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి సర్దార్ పటేల్ శిలావిగ్రహం నెలకొల్పేచోట నేడుఉదయం దిమ్మెనిర్మాణానికిఅంకురార్పణ చేశారు. యీ కార్యక్రమానికి హాజరైన వారిలో మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘ అధ్యక్షులు శ్రీ బన్సీలాల్ గుప్త మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ రామారావు డోకె ఎటీ యింజనీరు శ్రీ వెంకటేశ్వరరావు, సర్దార్ జీ శిలావిగ్రహం తయారు చేయుశిల్పి శ్రీ వాఘ్ ప్రభృతులు కలరు. శిలా విగ్రహం వుంచటానికై నిర్దేశించిన దిమ్మను నిర్మించే కార్యక్రమం త్వరలో ప్రారంభించబడుతున్నదని డిప్యూటీ మేయర్ అఖరు వాటికి శిలావిగ్రహము ఉంచడానికి చేయవలసిన పని అంతా పూర్తిచేయ బడుతుందని తెలుస్తున్నది. సర్దార్ వల్లభాయ్ పటేల్ శిలావిగ్రహం యేర్పాటు చేయడానికి మొత్తం రూ. 35 వేలు ఖర్చుకాగలదు.

సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించవలసిందని మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్రబాబును హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కోరుతారని తెలుస్తున్నది.

భారతదేశం దురాక్రమణను త్రిప్పికొడ్తుంది

తప్పనిసరిగా మనం ఆయుధాలు చేపట్టి పలన వస్తున్నదని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 18

ఎట్టికష్టనష్టాలకు ఓర్చిఅయినా భారతదేశ గౌరవం భౌగోళిక సంఘటితత్వం సంరక్షించ బడుతుందని ప్రధాని నెహ్రూ నేడు ప్రకటించారు. "ప్రపంచమంతా భారతదేశశాంతికాంక్ష, శాంతి కై చేస్తున్న కృషి ఎరిగిఉన్నది" కాని ఆయుధాలు చేపట్టవలసిన స్థితికి భారతదేశం లాగబడుతున్నది, అని ప్రధాని నెహ్రూ అన్నారు

విశాలాంధ్ర పరిష్కారానికి యుద్ధాన్ని సాధనగా భారత దేశం వ్యతిరేకిస్తుంది. అంతమాత్రాన దురాక్రమణకు భారతీయులు తలఒగ్గలేరు.

భారతదేశం దురాక్రమణను ఎదుర్కొని తరిమిగొట్టకపోతే ఈ జాతి ఊహింపరాని పతనావస్థకు గురికాక తప్పదని అన్నారుపీరు.

రుమేనియా అధ్యక్షులు జి. జి. దేజ్‌కు యివ్వబడిన పౌరసన్మానసందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాని పై విధంగా ప్రకటించారు. రుమేనియా అధ్యక్షుడు తన ప్రసంగములో శాంతి ఆవశ్యకతను వివరించినందున ఆ అంశాన్ని ప్రస్తావిస్తూ దేజ్ అభిప్రాయాల తాము పూర్తిగా గౌరవిస్తున్నామన్నారు. భారతదేశం సహజశాంతికే కాంక్షించింది. అన్ని అంతర్జాతీయ వివాదాల శాంతియుతంగా పరిష్కారానికి దోహదమిచ్చింది. ఈ విషయం జగద్విఖ్యాతమయినది. కాని నేడు భారతదేశం తప్పనిసరిగా ఆయుధాలు తీసుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుండటము విచారకరము విషయమైన అని తెలిపారు శ్రీ నెహ్రూ. భారతదేశము దురాక్రమణకు తలఒగ్గదని ప్రకటించినప్పుడు సభలో హర్షధ్వానాలు మార్మోగాయి.

భారతదేశంలో ఇంధన తైలపరిశోధనలో రుమేనియా ఇస్తున్న తోడ్పాటుకు ప్రధాని కృతజ్ఞతల తెలిపారు. ఇండియా - రుమేనియాలు మిత్రదేశాలు. రుమేనియా ఇస్తున్న సహాయంవల్ల ఈ స్నేహం ఇంకా బలపడుతున్నది అని చెప్పారు శ్రీ నెహ్రూ.

పంజాబ్ గవర్నర్‌గా తానుపిళ్ళై నియామకం

రద్దుపరచాలని కమ్యూనిస్టు సెక్రెటరియేట్ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టో 18

పంజాబ్ గవర్నర్‌గా శ్రీ పట్టం తానుపిళ్ళై నియామకాన్ని రద్దుపరచాలని భారతకమ్యూనిస్టుపార్టీ సెక్రెటరియేట్ కోరింది. సెక్రెటరియేట్ మూడు రోజుల సమావేశం గతరాత్రి యిచట ముగిసింది.

ప్రస్తుత కేరళ మంత్రివర్గానికి రాజీనామా యివ్వమని కోరి మాతనముగా యెన్నికలు జరిపించాలని సెక్రెటరియేట్ ఒక తీర్మానములో కోరింది.

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వము కాంగ్రెస్ అధిష్ఠాన వర్గము తీసుకున్న చర్యలు రాజ్యాంగ విరుద్ధమైనవని, రాజకీయంగాగూడా న్యాయరహితమైనవని, శ్రీ తానుపిళ్ళైను గవర్నరుగా నియమించుట విగ్రహంతో కూడిన పనియని తీర్మానంలో పేర్కొనయినది.

పట్టంతానుపిళ్ళై పంజాబు గవర్నరుగా నియమింపబడువరకు కేరళ మిశ్రమ మంత్రివర్గం నాయకుడుగా నున్నారు.

పి.యస్.పి. మిశ్రమ ప్రభుత్వము నుండి ఉపసంహరించుకోగానే మంత్రివర్గం మిశ్రమ తత్వం నశించిందని, కాంగ్రెస్, పి.యస్.పి, ముస్లింలీగ్ యేకమై గత మధ్యాంతర యెన్నికలలో పోటీచేసినా కాంగ్రెస్‌కు తగు మెజార్టీ లభించలేదని ఇపుడు మిశ్రమ మంత్రివర్గం పతనమయినందున ప్రభుత్వము రాజీనామాచేసి తిరిగి నూతనముగా యెన్నికలు జరుపాల్సియుండిందని తీర్మానంలోయుంది.

బొంబాయిలో టి. వి. ప్రసార కేంద్రం

1964 నుండి పని ప్రారంభిస్తుందని డా॥ గోపాలరెడ్డి వెల్లడి

బొంబాయి, అక్టోబర్ 18

బొంబాయిలో టెలివిజన్ ప్రసార కేంద్రాన్ని యేర్పాటు చేయు విషయములో సాంకేతిక సమస్యలను పరిశీలించుటకుప్రస్తుతము కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ ఇంజనీర్లు బొంబాయిలో నున్నారని మంత్రి శ్రీ బి. గోపాల్ రెడ్డి నేడిచట విలేఖరులకు తెలిపారు.

టెలివిజన్ కేంద్రము ట్రాంబేలో యేర్పాటు చేయబడుతుందని గూడ మంత్రి చెప్పారు. బొంబాయి కేంద్రం 1964 నుండి పనిచేయుట వారంభిస్తుందని, ఆతరువాత మూడేండ్లలో బొంబాయిలో 20వేలటి.వి. సెట్లు యుండవచ్చని డా॥ గోపాల్ రెడ్డి అన్నారు.

"మూడవ ప్రణాళికలో బొంబాయిలో టి. వి. కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు 40 లక్షలు కేటాయించబడినవి. విదేశీమారక ద్రవ్యము రు. 27 లక్షల మేరకు అవసరముంటుంది. బొంబాయి టి. వి. కేంద్రానికి ఒక అమెరికా సహాయసంస్థ తోడ్పడుటకు గూడ సుముఖత నటబరచిందని తెలియుచున్నది" అని డాక్టరు రెడ్డి చెప్పారు.

తెంగుళూరులోని భారత ఎలక్ట్రానిక్స్ టి. వి. సెట్లను తయారు చేయుటకు ప్రతిపాదించిందని, వచ్చేమాసం తెంగుళూరు వెళ్ళినపుడు యీ విషయమై సంప్రదిస్తానని, ఇంత వరకు ప్రయివేటు సంస్థలేవీ టీటి నిర్మాణానికి ప్రతిపాదనలు చేయలేదని డా॥ గోపాల్ రెడ్డి అన్నారు.

వైర్ బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతిని అనుమతించుటకు ప్రభుత్వము నిర్ణయించిందని మంత్రి తెలిపారు.

పుటలపుట్టి పత్రికల ధరను నిర్ణయించు విషయాన్ని ప్రస్తావించగా ముందు నిర్మింపబడమన్న ప్రెస్ కౌన్సిల్‌కు ఈవిషయము వదలబడుతుందన్నారు.

23వ తేదీన షేంకు అబ్దుల్ రహమాన్ రాక

హైదరాబాద్, అక్టో 18

ఈనెల 23వతేదీన ఇక్కడికివస్తున్న మలయాప్రధాని షేంకు అబ్దుల్ రహమాన్‌కు పెద్దపెట్టున స్వాగతం ఇవ్వడానికి యిక్కడ యేర్పాట్లు జరుగుతున్నవి. లేగంపేట విమానాశ్రయం నుండి మలయా ప్రధాని మకాం చేసే రాజభవన్ వరకు త్రోవలో ఐదుఆర్చులు నిర్మింపబడుతవి.

మలయాప్రధాని హైదరాబాద్‌లో గవర్నర్ అతిథిగాఉంటారు. నిజాంను కలుస్తారు.

సికింద్రాబాదు డివిజన్‌లో కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె

జీతాల పాతబకాయిలు ఇవ్వనందుకు నిరసనగా

హైదరాబాదు, అక్టోబర్ 18

నగరమున్సిపల్ కార్పొరేషన్‌లోని సికింద్రాబాదు డివిజన్‌కుచెందిన తోటలు, వీధులు పూడ్చేవారు వందమందికిపైగా నేడు ఉదయం సమ్మె చేశారు. కార్పొరేషన్ అధికారులు జీతాల పాతబకాయిలు యివ్వలేదన్న కారణాన మున్సిపల్ పనివారలు ఈ సమ్మెచేశారని తెలుస్తున్నది. సమ్మెలో పాల్గొన్నవారు కార్పొరేషన్ డివిజనల్ కార్యాలయానికి చెందిన రెండు పరిశేషద్వారాలవద్ద పికెటింగ్ చేయుటకు గుంపులుగా కూడారు. చాలమంది కార్పొరేషన్ ఉద్యోగులు కార్యాలయంలోకి ప్రవేశించలేకపోయినట్లే వెనుదిరిగి వచ్చింది. కార్పొరేషన్ అదనపు కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మాథూర్ యీసమ్మె చేయిస్తున్న నాయకులతో ఈ వ్యవహారం ముదరనివ్వకుండా చూడవలసిందని తమకు తోచిన యివ్వవలసిందని చెప్పినప్పటికి ప్రయోజనం లేకపోయింది.

సమ్మెవల్లఎలాంటిఇబ్బంది లేకుండా ఉండేందుకు పగలు 11 గంటలకు గేట్ల వద్ద పోలీసు కావలా పెట్టబడింది. కార్యాలయము కాపులలో రిజర్వు పోలీసు సిబ్బందికూడా ఉంచబడినది.

మధ్యాహ్నము 12 గంటలకు డిప్యూటిమేయర్ శ్రీ జయాచారి సికింద్రాబాదు డివిజనల్ కార్యాలయమువద్దకు వెళ్ళగా ఆయనకారును సమ్మెకార్లు లోపలికి వెళ్ళనివ్వలేదు. డిప్యూటి మేయర్ పనివారిలో వారి న్యాయమైన సమస్యలు పరిశీలించబడకాయని యెంత చెప్పినప్పటికి ఫలితమేమీ లేక పోయింది. డిప్యూటి మేయర్ శ్రీ జయాచారి కారుదిగి లోపలికి నడిచి వెళ్ళాలని చేసినప్రయత్నంకూడా వ్యర్థమైనది. ఎ ఎస్. ఎస్. విలేఖరి డివిజనల్ కార్యాలయములోకి వెళ్ళి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌ను కలుసుకోవాలని చేసిన ప్రయత్నం ఫలితానికి రాలేదు. సమ్మె పరిస్థితి విగుపుగా మన్నట్లు కార్పొరేషను అధికారులవల్ల తెలుస్తున్నది.

ఎ. ఎస్. ఎస్.

లారీ, ఎడ్లబండి ఢీ

నిజామాబాద్, అక్టోబరు 18

నిజాంసాగర్ కాలువ వద్ద రెండెడ్ల బండికి లారీ ఢీకొన్నది. బండి ఎద్దులు రెండు వెంటనే చనిపోయాయి. బండిలోగల నలుగురికి స్వల్పంగా గాయాలు తగిలినవి.

ఎం. ఏ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఫైనల్ పరీక్ష

హైదరాబాద్, అక్టో 18

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిప్లొమా పొందిన విద్యార్థులకు 1963-64 విద్యా సంవత్సరం నుండి ఎం. ఏ. ఫైనల్‌లో నేరుగా చేర్చుకునుట జరుగదని, ఉపాధ్యాయులుగా నుండుటవల్లో లేక అట్టి కోర్సుకు చెందిన అభ్యర్థులై వుండనట్లో ఎం. ఏ. పరీక్షకు ప్రయివేటుగా అనుమతించుట గూడ 1963 మార్చి పరీక్షానంతరం జరుగదని ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

జిల్లాకాంగ్రెసు కమిటీల రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 18

నవంబర్ 3వ తేదీన పగలు 8 గంటలకు గాంధీ భవన్‌లో ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఉదయం 11 గంటలకు కార్యవర్గము సమావేశమవుతుంది.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము అక్టోబర్ 29వ తేదీ పగలు 8గంటలకు సమావేశము కాగలదు గూడా. యీ సమావేశములో జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకాన్ని గూర్చినిర్ణయాలు జరుగుతవి.

షాద్‌నగర్ వద్ద మోటారు ప్రమాదం

మహబూబ్‌నగర్, అక్టో 18

షాద్ నగర్‌కు సమీపంలో గల రాయకల్ వద్ద ఈ నెల 16 వ తేదీన ఒక మోటార్ శకటం ప్రమాదానికి గురైంది. ఒకరు ఈ ప్రమాదంలో చనిపోయారు.

ఆత్మవిశ్వాసంతో ప్రజాభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించాలి

ఆలేరులో శ్రీకె.యస్. రెడ్డి అభిభాషణ

(మావిలేఖరి)

నల్లగొండ, అక్టో 18

నల్లగొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె.యస్. రెడ్డి ఆలేరు పంచాయతీ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రభుత్వం సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు లక్షరూపాయలు వ్యయంచేయుచున్న ఈ కార్యక్రమ పాధాన్య కార్యక్రమ ప్రజాప్రతినిధులకేప్పగించినదని ఈవిధంగా చేయుటలో గ్రామీణ ప్రజలభివృద్ధి మనకప్పగించినదనే ఆధారపడి యుందని తెలిపారు.

ఏకార్యంనిమిత్తమైనా ఆత్మవిశ్వాసం అతిముఖ్యమైంది. ఆత్మవిశ్వాసం పొందలేని కార్యక్రమాన్ని చేపట్టి మందకొడిగా నడిపించుటలో ఫలితం శూన్యంగా యుండును. గ్రామీణ ప్రాంతాలలో గ్రామసేవా సంఘాలద్వారా పాగలేనిపాయిల నిర్మాణం సాగుచున్నది. దీనివల్ల ఆర్థికంగా కూడా వ్యయంజరుగుచున్నది కాని ఈ కార్యక్రమం వలన లాభం ఉంటూ ఉన్నదా? లేనిదో ఈకార్యక్రమాన్ని మనుకోవాలి ఇష్టం లేకపోయినా అన్నిచోట్ల ఆచరణలో పెట్టబడుచున్నది. ఎలాగోమనం తేర్దామనే దృష్టిదరంతో వ్యవహరించం ఆత్మవంచన చేసుకున్నట్లేనని శ్రీ కె. యస్. రెడ్డి అన్నారు. సమితిలోనికి విస్తరణ కాంక్షిస్తారు. ప్రజాప్రతినిధులుప్రజాజీవనాన్ని సంస్కరణగా చేయుటకై సమష్టి కృషి చేయాలి అనేదిప్రజానీకం యొక్క భవిష్యత్తు తీర్చిదిద్దుటం తమ కర్తవ్యంగా భావించాలని వివరించారు. సహేతుకమైన విమర్శలు ఎంతో అవసరమని ఏవిమర్శలయినా నిర్మాణాత్మకంగా ఉండాలని అర్థరహితమైన విమర్శల వలన ఫలితం శూన్యంకాగా అనర్థాలకు కూడా దారితీస్తుందన్నారు వివరించారు.

సమితి సమర్పించిన నివేదికలో స్త్రీల సంక్షేమ కార్యక్రమంద్వారా సమితి ప్రాంతంలో 88 మహిళా మండలులు స్థాపించినట్లు వెల్లడించబడినది. కాని సమితి అధికార ప్రాంతంలో 84 గ్రామాలే యుండగా 88 మహిళామండలులు స్థాపించినట్లు నివేదికలో ఉండటంవలన సమితి సభ్యులు శ్రీ కె. వీరారెడ్డి నివేదికను తీవ్రంగా విమర్శించినారు. వారు ఈ నివేదికలో పదివాస్తవమో పదివాస్తవమోనిర్ధారణ చేయలేని స్థితిలో నివేదిక యుందన్నారు. చిన్నతరహా పరిశ్రమలుఅను వద్దులో ఈ ప్రాంతంలో 89 ఇటికబట్టీలుపెట్టి బాదాపు 40 లక్షల ఇటుక చేయబడిన దనిన అంశముపై అధికార విశేషీకరణకు పూర్వం కూడా ఈ ప్రాంతాలలో ఇటుకలు తయారవుతున్నవని ఇది సమితి కృషికి కారణం కాదన్నారు,

సమితి అధ్యక్షులు శ్రీపున్నారెడ్డి స్పందిస్తూ తాము ఇతరవరకు కార్యకర్త గానే యున్నామనిశాని తమపై ఈ అధ్యక్ష కార్యభారం పడినవని ఈ పదవికి సూచనంకావున కొన్ని లోటుపాట్లు జరగడంసహజమని ముమ్మంధు పనిధమైన లోటుపాట్లు జరుగకుండా చూడగలమని హామీనిచ్చారు.

వరంగల్ సినీ వర్కర్సు యూనియన్

సమావేశ నిర్ణయాలు

వరంగల్, అక్టో 18

వరంగల్ సినిమా వర్కర్సుయూనియన్ సర్వసభ్యసమావేశము సంఘ అధ్యక్షులు శ్రీ యం. యాదగిరిఅధ్యక్షతన పట్టణ కాంగ్రెసు కమిటీ ఆఫీసులో యీ నెల 16వ జరిగింది. సమావేశంలో యీ క్రింది తీర్మానములు చేయబడినవి.

పండిత వినాయకరావు విద్యాలంకారు. యం. వల్లంరాజుగార్ల జీవాల స్మృతికి పాసుపూతిచూపుతూ సంతాప వ్యక్తపర చేయబడినది.సినిమా పనివారలకు నిర్ణయించిన కనీస వేతనాలు వెంటనే అమలుపరచవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ఒక తీర్మానం చేయబడినది.

సినిమా పనివారలకుకనీసవేతనములు అమలుపరచ వలసిందని కోరుటకు గాను రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వద్దకు, లేబర్ కమీషనర్ వద్దకు రాయబారము పంపుటకు సమావేశ సభ్యులు నిశ్చయించారు.

సంఘ గౌరవాధ్యక్షులయిన బలరాం గారి రాజీనామాను అంగీకరిస్తూ ఆయన స్థానంలో శ్రీ వి. సోమలింగం గారిని గౌరవాధ్యక్షులుగా ఎన్నుకోవటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘసమావేశం

నేడు సాయంత్రం 4 గంటలకు శ్రీ ట. హయగ్రీవాచారి అధ్యక్షతన యిక్కడ జరుగుతుంది.

శుభకృత్ సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి
గా॥ 2-1 అర్ధరా॥ వ॥ 1-41
రా॥ వ॥ 2-10 మొ॥: 8-50 వరకు
(శాలివాహన శకము: 27-7-1884)
18-10-1962 శుక్రవారము

"నానాశాస్త్రములు నర్థానేకత్వంబుగనుచు నప్రాప్తసువిజ్ఞాన పరినిష్ఠమగుమన్నాన సమం దేర్పవే సమగ్ర వివేకా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 అక్టోబర్ 1962
శుక్రవారము

ఉపాధ్యాయుల జీతాలు

—[0]—

ఇటీవల కటక్‌లో జరిగిన అఖిల భారత సెకండరీ విద్యా సమావేశాలను ప్రారంభించుచు మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఉపాధ్యాయుల సమస్యలను సవిస్తరంగా వివరించినారు. ఇందుకు శ్రీ ఢేబర్‌ను అభినందించ వలసియున్నది. దేశములో యెన్నిమార్పులు వచ్చినప్పటికిని, యెంత అభివృద్ధి జరిగినప్పటికిని గడచిన పదిపన్నెండు సంవత్సరాల యందు ఉపాధ్యాయుల పరిస్థితులలో మాత్రము యెట్టి మార్పులు రాలేదని, వారి ఆర్థిక దుస్థితి యథాతథంగానే కొనసాగుచున్నదని శ్రీ ఢేబర్ అవసరమైన ఆంకెల సహాయంతో నిరూపించినారు. గడచిన పదిపన్నెండు సంవత్సరాలలో ఉపాధ్యాయుల పరిస్థితులలో మాత్రము యెట్టి మార్పులు రాలేదని, వారి ఆర్థిక దుస్థితి యథా తథంగానే కొనసాగుచున్నదని శ్రీ ఢేబర్ అవసరమైన ఆంకెల సహాయంతో నిరూపించినారు. గడచిన పదిపన్నెండు సంవత్సరాలలో ఉపాధ్యాయుల వేతనాలు పెరుగలేదనికాదు; ఒకవైపున ఉపాధ్యాయుల వేతనాలలో నూటికి ఇరువై ఎనిమిది వంతుల పెరుగుదల స్పష్టంగా కనుపించుచునే యున్నది. కాని యీ పెరుగుదల వలన ఉపాధ్యాయులకు యేమాత్రం లాభం కలుగుటలేదు. ఇందుకు ప్రధానమైన కారణము ధరల పెరుగుదల. వేతనాలతో పాటు పాదరసంవలె ధరలు కూడ పెరిగిపోవుచున్నవి. పరిమితమైన ఆదాయాలు కలవారందరికి యీ ధరల పెరుగుదలవలన యిబ్బందులు కలుగుచునే యున్నవి. అయితే ఉపాధ్యాయుల యిక్కట్టులు మాత్రం మరికొంత అధికంగా ఉన్నవని చెప్పవలసియున్నది.

ఉపాధ్యాయవృత్తి ఉదాత్తమైనది, గౌరవనీయమైనది అన్న అభిప్రాయం నిర్వివాదాస్పదమైనది. దేశములో ఉపాధ్యాయ వర్గం ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించుచున్నది. అయితే ఒట్టిమాటల వలన ఉపాధ్యాయ వర్గానికి ఉన్నతిని కలిగించలేము. ఆర్థిక, సాంఘిక సౌకర్యాలను కలిగించి ఉపాధ్యాయుల జీవితాలను సుఖమయము చేయగలిగినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి నిజమైన ఉన్నతి కలుగగలదు. శ్రీ ఢేబర్ వంటివారు ఉపాధ్యాయుల సమస్యల పట్ల, వారికష్ట సుఖాల పట్ల తగు శ్రద్ధ కనబరచడము ముదావహమైన విషయము. ఇటీవల అనగా పంచాయతీ రాజ్యం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయుల యిబ్బందులు యెక్కువయి నవన్న వార్తలు వినిపించుచున్నవి. పంచాయతీలలో, జిల్లా కులలో, జిల్లా పరిషత్తులలో పరిపాలన సక్రమముగా సాగక ఉపాధ్యాయులు కొన్ని చిక్కులు యెదుర్కొన వలసి వచ్చుచున్నదని వింటున్నాము; వేతనాలు సకాలమున దొరుకక పోవడము, రాజకీయ ముఠాతత్వాలకు అప్పుడప్పుడు ఉపాధ్యాయులు గురికావడము యిత్యాది కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరుగుచున్న వార్తలు వినబడుచున్నవి. ఇదివరకే ఉన్న దుస్థితితోపాటు మరికొన్ని యిటువంటివి జరుగుట న్యాయము కాదు.

ట్రైనింగ్, ప్రమోషన్ల విషయాలలోను ఉపాధ్యాయుల పట్ల కొంత ఉదారంగా వ్యవహరించవలసిన అవసరమున్నది. చాలీచాలని జీతాలతో బాధపడుచున్న ఉపాధ్యాయులుస్వయముగా ట్రైనింగ్ మ పొందలేరు; ప్రభుత్వం విశాల ప్రాతిపదికపై ఉపాధ్యాయులకు శిక్షణసౌకర్యాలను కలిగించలేక పోతున్నది. ఇట్టి పరిస్థితులలో ట్రైనింగ్ పొందిన వారినే ఆయాపదవులలో నియమించవలెననే కఠిన నియమాలను సడలించి అనుభవము ఉన్నవారిని ఆయాపదవులలో నియమించి ప్రమోషన్లు యివ్వవచ్చును. సంవత్సరాల తరబడి ప్రమోషన్ కొరకు ఉపాధ్యాయులు వేచి యుండవలసిన పరిస్థితి మంచిది కాదు. ఉపాధ్యాయుల దుస్థితిని చక్కబరచుటకు, వారి అసంతృప్తిని తొలగించుటకు యేమాత్రము ప్రయత్నము జరిగినా హర్షించవలసినదే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల బాగోగుల పట్ల తగు శ్రద్ధాసక్తులను కనబరచడము అత్యంతావశ్యకము.

లయన్స్‌క్లబ్‌లో శ్రీబంధా ప్రసంగం

విజయవాడ, అక్టోబర్ 18

"సంఘంలోని కుళ్ళును కడిగి ఆదర్శాలను వెలికార్చడమే నాటకము యొక్క ఆశయమని ప్రఖ్యాతనటుడు, ఆకాశవాణి నాటక కార్యక్రమాల పర్యవేక్షకులయిన శ్రీ బంధా కపాలింగేశ్వరరావు యీనెల 12వ తేదీ రాత్రి స్థానిక లయన్స్ క్లబ్‌లో నాటకము- మానవసేవ అనే విషయంపై మాట్లాడుతూ అన్నారు.

క్లబ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ కపాలింగేశ్వరరావు తన పర్యటనలో పాశ్చాత్య నాటకాలు, భారతీయ నాటకాల పోకడలను వివరముగా పేర్కొని కవి తన ఊహలకు ఇచ్చిన రూపకల్పనమే నాటకంగా తయారు అవుతుందనీ, దానిని ప్రదర్శించే నటుడుకూడా ఈభావనాశక్తిని కలిగిఉండాలని అన్నారు.

నటుడు ఆంగిక, వాచిక, సాత్విక భావనయాలు కలిగి ఉంటేనే ప్రేక్షకులను రంజింపకలడనీ, మానవ విశ్వాసములను తాము పొందినట్లుగా వుంది, ప్రేక్షకులను పరవశులు చేయాలని శ్రీ రావు చెప్పారు.

నాటకం ఒక యజ్ఞం లాంటిదనీ, రచయితా, నటుడూ, ప్రేక్షకుడూ ముగ్గురూ యోగులని ఆయన వివరించారు.

కళద్వారా మనస్సుకు సందేశం ఇవ్వడం సులభమనీ, నాటకం విశ్వాత్మకమనీచెప్పూ, మన నాటకకళ శకుంతల, వాగానందంలాంటి ఉన్నత నాటకాల స్థాయినుంచి అధోగతికి రావడం చాలా శోచనీయమయిన విషయమని ఆయన అన్నారు.

నాటకం మంచిదైతే జాతీయ భావంరగుల్కొల్పి ప్రజలను తీర్చిదిద్దుతుందని ఆయన ముగించారు.

శ్రీ కె.వి. రామన్ అభినందనలు తెలిపారు. తర్వాత అమెరికా సమాచార శాఖవారి సహకారంతో భారతదేశ పర్యటన ప్రధానివేషాలు అమెరికా పర్యటన చిత్రాలు ప్రదర్శించారు.

ఫిలిప్పైన్స్, నార్వే, బ్రాజిల్ దేశాలు

భద్రతామండలి సభ్యదేశాలుగా యెన్నిక

న్యూయార్కు, అక్టోబర్ 18

భద్రతామండలి సభ్యత్వానికి ఫిలిప్పైన్స్ 1963 సంవత్సరానికై యెన్నుకోబడింది. గత సంవత్సరం రుమేనియా-ఫిలిప్పైన్సు మధ్య సభ్యత్వం పై ప్రతిష్టంభన యేర్పడినందున 1962 లో రుమేనియా మండలి సభ్యత్వాన్ని కలిగియుండి 1963 లో ఫిలిప్పైన్సుకై ఖాళీచేయాలని అంగీకరించబడి యున్నందున యీ యెన్నిక నామమాత్రంగానే జరిగిందని చెప్పాలి.

1989 మంది రెండేండ్ల పాటు సభ్యత్వం కలిగియుండేదుకు నార్వే, బ్రాజిల్ యెన్నుకోబడ్డాయి. బల్గారియా, చిల్లీదేశాల స్థానంలోనే యీ రెండు దేశాలు భద్రతామండలి సభ్యదేశాలుగా యెన్నుకోబడ్డాయి.

ప్రస్తుతమున్న అరబ్ రిపబ్లిక్ స్థానే మొరాక్కో యెన్నుకోబడింది. ఈ స్థానం జనవరినుండి ఖాళీ అవుతుంది.

సోవియట్ యూనియన్, బ్రిటన్, జపాన్, చెకోస్లావేకియా, ఆస్ట్రియా, అర్జంటీనా సమితి ఆర్థిక, సాంఘిక సంఘానికి మూడేండ్లకై యెన్నుకోబడిన సభ్యదేశాలు వీటిలో మొదటి మూడు తిరిగి యెన్నుకోబడ్డాయి. డెన్మార్కు, పోలాండ్, బ్రాజిల్ సభ్యత్వం వదలుకోనున్న మరో మూడుదేశాలు ట్రస్టీషిప్ కౌన్సిల్‌కు లిబేరియా యెన్నుకోబడింది.

నిన్న జరిగిన పై యెన్నికల ఫలితంగా ఆయా సంఘాల్లో 1963 లో యుండగల దేశాలు యీ క్రింది విధంగా వున్నాయి.

భద్రతామండలి (11): బ్రాజిల్, బ్రిటన్, చైనా, ఫ్రాన్సు, ఘానా, మొరాక్కో, నార్వే, ఫిలిప్పైన్సు, సోవియట్ యూనియన్, అమెరికా, వెనజులా.

ఆర్థిక, సాంఘిక సంఘం (18): ఆస్ట్రేలియా, అర్జంటినా, ఆస్ట్రియా, బ్రిటన్, కొలంబియా, చెకోస్లావేకియా, ఎల్‌సాల్వెడార్, ఇథియోపియా, ఫ్రాన్సు, ఇండియా, ఇటలీ, జపాన్, జోర్డాన్, నెదెర్లాండ్, సోవియట్ యూనియన్, అమెరికా, ఉరుగ్వే, యుగోస్లావియా.

ట్రస్టీషిప్ కౌన్సిల్ (8): ఆస్ట్రేలియా, చైనా, ఫ్రాన్సు లిబేరియా, న్యూజీలాండ్, సోవియట్ యూనియన్, బ్రిటన్, అమెరికా.

భూమిశిస్తు హెచ్చింపుకై వ్యతిరేక ఉద్యమం

సాగించాలని ప్రతిపక్షాలకు శ్రీ తెన్నేటి సలహా

రాజమండ్రి అక్టో 18

భూమిశిస్తు హెచ్చింపువల్ల నిరవధ తెలుపుటకయి ఒక సంయుక్త ఉద్యమం ఏర్పాటు చేయవలసిందని రాష్ట్ర పక్షాలకు అసెంబ్లీలోని ప్రతిపక్షాల పక్షులకు ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం విజ్ఞప్తిచేశారు. ప్రజాపార్టీ అధ్యక్షుల గత సోమవారంనాడు యిక్కడ జరిగిన ఒక విహారంగ వళలో శ్రీతెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ భూమిశిస్తు హెచ్చింపు, ఆహార వస్తువుల ధరలు పెరుగుదల ప్రజల బ్రతుకులను దుర్భరంచేస్తాయన్న అభిప్రాయాన్నివ్యక్తం చేశారు. భూమిశిస్తు హెచ్చింపువల్ల నిరవధ తెలుపుటకై సత్యాగ్రహం ప్రారంభించటమేకాక రైతులకు గురికావడానికి కూడా సంసిద్ధులు కావాలని ఆయన చెప్పారు. రైతులపై భూముల ఆదనపు విస్తుల భారాన్ని మోపుటకు ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ విశ్వనాథం తెలియచేస్తూ ప్లానింగ్ కమిషన్ పెట్టుబడిదార్లకు వత్తిడి ప్రభావానికి లోనై పదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

బారాజ్‌ల నిర్మాణానికిసూచన

ఇరిగేషన్ సౌకర్యాలను అభివృద్ధి చేయుటకయి ధవళేశ్వరంవద్ద గోదావరిపై బారాజ్ నిర్మించవలసిన అవసరమెంతైనా వున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథం చెప్పారు. ఆయన ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. శ్రీ విశ్వనాథం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బ్రిడ్జిల నిర్మాణంవల్ల దేశంలో యేర్పడ్డ ఆహార కొరత పరిష్కారమవుతుంది లేదన్నారు.

బారాజ్‌లు నిర్మించుటకు రూ. 12 కోట్లకుమించి ఖర్చుపెట్టరాదని యీ మొత్తం కూడ రైతువద్ద అప్పుగానిను కోవచ్చునన్నారాయన. బారాజ్‌లు నిర్మించినందువల్ల యితర రాష్ట్రాలకు ఎలాంటి అవసరం జరుగదన్న అభిప్రాయాన్ని శ్రీ విశ్వనాథం వెల్లడించారు. ఇరిగేషన్ అంశంగా బారాజ్‌లను గుర్తించి వాటిని నిర్మించుటకు ప్రభుత్వం పూనుకోవాలన్నారు. వీటిని నిర్మించుటకు రైతులు ఋణసహాయం పథకం పెట్టుండి పెట్టవలసి వచ్చునని శ్రీ తెన్నేటి విశ్వనాథం తెలియచేశారు.

నవంబర్‌లో క్రుశ్చేవ్ అమెరికా రానున్నట్లు వార్త

వాషింగ్టన్, అక్టో 18

ఈ సంవత్సరం నవంబర్ మాసాంతంవరకు రష్యా ప్రధాని క్రుశ్చేవ్ అమెరికా దర్శించాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పరిస్థితులేవీ మాత్రము తెలియలేదు.

పశ్చిమబెంగాల్‌లో 6 గ్రామదానాలు

కలకత్తా, అక్టో 18

భూదాన వాయకుడు వినోబాభావే రాహాబారానుండి నిన్న ఉదయము యిచటికి రాగానే 8 గ్రామాలు దానమొసంగబడ్డాయి. దానపు పూర్తిగా ఆదివాసులలో కూడిన యీ 8 గ్రామాలదానం పశ్చిమ బెంగాల్ గ్రామదానాలలో కాలాముఖ్యమైనదని పరోదయ శిబిరము నుండి తెలుపబడిన పత్రికా ప్రకటనలో యుంది.

భారత సైనికులపై తిరిగి చైనా ప్రాంత దురాక్రమణ

న్యూ చైనా వార్తా సంస్థ ఆరోపణ

హాంగ్‌కాంగ్, అక్టో 18

వివాదాస్పద సరిహద్దు ప్రాంతములో ఈశాన్య సరిహద్దుపైనిలెడాంగ్ సమీపాన భారతీయ సైనికులు తిరిగి చైనా భూభాగంలోకి చొచ్చుకవచ్చి చైనా సరిహద్దు రక్షణ సైనికులపై మెషీన్ గనులను కాల్పిళ్ళనుప్రయోగించారని న్యూ చైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది. మొన్న జరిగిన యీ సంఘటన సందర్భముగా చైనీయులు యెదురు కాల్పులు జరుపలేదని వార్తా సంస్థ పేర్కొన్నది.

ప్రముఖ పారిశ్రామిక వేత్త సర్ సి. జహాంగీర్ మృతి

బొంబాయి, అక్టో 18

ప్రముఖ పారిశ్రామిక వేత్త కళాపోషకుడు సర్ సి. జహాంగీర్ (82) నేడు ఉదయం 12-30 గంటలకు ఇచట మరణించాడు. సర్ జహాంగీర్ 1879 ఫిబ్రవరి 13న జన్మించాడు. బొంబాయి సెయింట్ జేవియర్ కళాశాలలోను సెంట్రిక్స్ సెయింట్ జాన్స్ కళాశాలలోను విద్యాభ్యాసంచేశారు. 1919-20 లో బొంబాయి మేయర్‌గా 1921-28 వరకు బొంబాయి ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడుగా వున్నారు. 1931లో బొంబాయి శాసనసభకు నగర నియోజకవర్గంనుండి యెన్నికై 1947 వరకు సభ్యుడుగా వున్నారు. ప్రస్తుతంఆర్థిక సమ్మేళనంలో 1938లో ప్రతినిధి. 1930, 31, 32 గుండ్రాబల్ల సమావేశాల్లో పాల్గొన్నారు. 1936 లో ఎంపైర్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరంలోని పెక్కు పారిశ్రామిక సంస్థలతో వీరికి సంబంధముంది.

నేపా సంఘటనలపట్ల కమ్యూనిస్టుపార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

నేపా సరిహద్దుపై జరిగిన తీవ్ర సంఘటనలపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీయేట్ గతరాత్రి తీవ్ర ఆందోళనను వ్యక్తపరచింది.

మాక్ మోహన్ రేఖ భారత సరిహద్దు రేఖగా కమ్యూనిస్టుపార్టీ సరాసరి ప్రకటిస్తూనే యుంది. అట్టి రేఖను అల్లంఘించి భారతదేశంపై దురాక్రమణ జరుపకుండా తీసుకోండు సముచిత చర్యలు నిన్నటిని కమ్యూనిస్టు పార్టీ జరపకుస్తుందని, సరిహద్దు రక్షణకు తగు జాగ్రత్త వహిస్తూ వివాదాన్ని సంప్రదింపులద్వారా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని సెక్రటరీయేట్ ఒక తీర్మానం చేసింది.

నేపా పరిస్థితిపై అడిగిన ప్రశ్నలకు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. యం. యస్. నంబూద్రిపాద్ సమాధానమిస్తూ మాక్ మోహన్ రేఖను రక్షించాలని మేమంటున్నాం దురాక్రమణమగుర్చి ప్రభుత్వమే తేల్చాలని అన్నారు.

తాముచేసిన తీర్మానం భారత, చైనా వాదాలను సమానమని అనుటలేదని మాక్ మోహన్ రేఖ ఉల్లంఘించబడినట్లు తీర్మానం సూచిస్తుందని పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఏ. డాంగే అన్నారు.

చైనీయులు వెనకకు తగ్గువరకు సంప్రదింపుల కాస్కారమే లేదనీ భారత ప్రభుత్వ ప్రకటనను ప్రస్తావించగా చర్చలకు సరాసరి అవకాశముండాలని, అదే సమయములో సరిహద్దు రక్షణగూడ తప్పకుండా చూడాలని డాంగే చెప్పారు. ఈ విషయమై తాము వివరముగా పరిశీలించవందున సరియైన సమాధానమీయలేమని నంబూద్రిపాద్ సమాధానమీయనిరాకరించారు.

మాక్ మోహన్ రేఖ రెండుదేశాల మధ్య సరిహద్దురేఖ. కాని చైనీయులు దానిని ఉల్లంఘించలేదని కొందరు వామపక్షీయులు అభిప్రాయం వెలిబుచ్చినందున వారికిజాగరూకలుగకుండా తీర్మానములో పదాలుంచబడినవట.

సరిహద్దురక్షణ సైనికులకు దీపావళి మిఠాయి

మధ్యప్రదేశ్, అక్టోబర్ 18

భారత ఉత్తరసరిహద్దు రక్షణలో నిమగ్నమైయున్న సైనికులకు దీపావళి పండుగ సందర్భముగా మిఠాయి పంపుటకు భారత సేవక్ సమాజ్ నాగపూర్ యోగశాఖ నిన్న నిర్ణయించింది. సమాజాధ్యక్షుడు భార్యకర్తలు ఇందులు సేకరించి సైనికులకు మిఠాయి అందేందుకు రక్షణశాఖ కందజేస్తారు.

యూనివర్సిటీ కంట్రాక్టర్ లారీలు స్కూటర్లు

ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్థులచే అగ్నిహోత్రుతి

విశాఖపట్నం, అక్టోబర్ 18

ఆంధ్రా యూనివర్సిటీలో వివిధ విద్యార్థులు మూడు వందల మందికిపైగా యూనివర్సిటీ కంట్రాక్టరొకనికి చెందిన 2 లారీలకు 2 స్కూటర్లకు గతరాత్రి నిప్పుపెట్టారని రెండుగంటల్లు దెబ్బతిన్నాయనితెలుస్తున్నది. విద్యార్థులు కంట్రాక్టర్ యింటిపై రాళ్ళు రువ్వటంవల్ల ఇంటిలోని గాజుబిళ్ళలు పగిలిపోయాయి.

ఈ విద్యార్థులలో ఒకనిని యీ కంట్రాక్టర్ కుమారుడు మొన్న సినిమాథియేటర్‌లో అవమానించిన కారణాన వీరిచర్యకు పూనుకొన్నట్లు తెల్పబడుతున్నది. ఈ సంఘటన జరిగిన అనంతరం కాలేజి ప్రిన్సిపాల్ పోలీసు సూపరింటెండెంటు విద్యార్థి ప్రతినిధులు కంట్రాక్టరును సమావేశపరచి యీ వ్యవహారం గురించి సంప్రదింపులు జరిపారు. సమావేశములో కంట్రాక్టర్ తన కుమారుని తరపున విద్యార్థి ప్రతినిధులను క్షమించవలసిందని కోరవట్లు తెలుస్తున్నది.

కేరళలో 12 మున్సిపాల్టీల అధ్యక్ష స్థానాలు

కాంగ్రెసు అభ్యర్థుల కైవసం

త్రివేంద్రం, అక్టో 18

కేరళలోని 28మున్సిపాల్టీలలో 12 మున్సిపాల్టీల అధ్యక్ష స్థానాలు కాంగ్రెసు అభ్యర్థులు యెన్నికయ్యారని గతరాత్రి 8 గంటలవరకు యితటికి అందిన సమాచారాన్ని బట్టి తెలియుచున్నది. ఇంకా మూడింటి ఫలితాలు తెలియలేదు.

28 మున్సిపాల్టీలకు గత మాసాంతమున యెన్నికలు జరిగాయి. వీటికి అధ్యక్ష ఎన్నికలు నిన్న నిర్వహింపబడినవి.

వాలుగు మునిసిపాల్టీలకు కమ్యూనిస్టులు, వాల్గింటికి కమ్యూనిస్టులు బలపరచిన వారు. కమ్యూనిస్టులు బలపరచిన ఆర్. యస్. పి. ఒకరికి అధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు. రెండింటికి ఇండిపెండెంట్లు యెన్నికయ్యారు.

సౌదీ అరేబియా ప్రభుత్వం రద్దు

అమ్మన్, అక్టోబర్ 18

సౌదీఅరేబియా ప్రభుత్వం రద్దు చేయబడిందని నిన్న రాత్రి మక్కా రేడియో వార్తకటించింది. సౌద్ రాజు తన పోరాడుయిన అబ్దుల్ అజీజ్‌ను ప్రధానిగా నియమించాడని రేడియో వెల్లడించింది.

ఆంధ్రీ సారస్వత పరిషత్తు పరీక్షా ఫలితాలు

చరఖా జయంత్యుత్సవాలు

గాంధీ స్మారక నిధి సంస్థ రాష్ట్రశాఖ ఆధ్వర్యాన నిర్వహణ

హైదరాబాద్, అక్టోబర్ 18

మహాత్ముని 94 వ జన్మదినోత్సవము సందర్భములో గత నెల 25 వ తేదీ నుంచి యీ నెల 8 వ తేదీవరకు సూత్ర యజ్ఞము, వక్తృత్వ పోటీలు సాంస్కృతిక కార్యక్రమములు, వాటాలు, ఉపన్యాసములు పిల్లల కార్యక్రమములు, విద్యార్థుల సభలు, కవి సమ్మేళనము,మహాత్ముని జీవితగాథను స్మరింపజేయగల పాటలు, ఆటలు, శాంతిసేన నిర్మాణము, భంగీ విముక్తి కార్యక్రమము, ప్రపంచ శాంతిని గూర్చిన చర్చలు, గాంధీజీ ఉద్యోగములను గురించిన చర్చలు, విద్యార్థుల సమావేశములు, మహిళా సమావేశములు, పార్శ్వనాథ సమావేశములు, మహాత్ముని సూక్తులతో, గాంధేయ విజ్ఞాన గేయములతో జాతీయత పంచేశములు జ్ఞాపకముచేసికొని, మన విధులను నిర్వర్తించుకొనుటకు పూనుకొనుయానత్తు కార్యక్రమము చరఖా ఆయుతిగా పాటించబడినది.

మహాత్ముని జన్మదినము చరఖా జన్మదినముగా భావించబడినది. ఇదియే వర్తమానవులకు భారతజాతికి సర్వ శరణ్యముగా మహాత్ముడు అహింసాకరించిన పారితోషికము.సత్యాహింసల స్వరూపము రాట్నములో మానవ పునరుజ్జీవనమునకుగల కార్యములన్నింటిలోను ఇమిడియున్నదని గాంధీజీ విశ్వసించెను.

1920 లో మహాత్ముని సహాయ నిరాకరణోద్యమము యొక్క మొదటి రోజులలో చరఖా అహింసాయుత పోరాటమునకు నిర్మాణాత్మక ఆయుధము. ఖాదీ, స్వాతంత్ర్య త్యాగములకు పవిత్రచిహ్నమును అయియుండెను.

వాస్తవికముగా ఖాదీ మనకు రాజకీయ స్వాతంత్ర్యము సంపాదించగలిగినది. గ్రామములలో మావవులకు ఆర్థిక స్వాతంత్ర్యము తిరిగి సంపాదించుటకు ఖాదీ రెండవ ఘట్టమును స్వయం పోషకత్వముకై వడకుటకు ముఖ్య సూత్రమైనది.

మానవులకు సజీవమైన కనిసవు కూలికల్పించుటయే గాంధీ మహాత్ముడు ప్రతిపాదించిన, చరఖా సిద్ధాంతముయొక్క మూడవ ప్రయోజనము 1984 లో మాలు వడకువారికి కరువు నిరుద్యోగపు పరిస్థితులలోవలె కాక, యాంత్రికమును గలుగు, యీ ప్రయోజనములను గాంధీ మహాత్ముడు సూచించెను. భారతదేశమున పారిశ్రామికముగా వచ్చు ఆర్థిక విలువలకు, అనగా, తక్కువ ధరలకుకొని, ఎక్కువ ధరలకు అమ్మెడు పరిస్థితులు కలుగజేయకుండునట్టి విస్తృతాత్మక మార్పులు చరఖా కలుగజేయును. తక్కువ కూలితో ఎక్కువ విలువయిన ఖాదీని పారిశ్రామిక కూలీలవద్దనుండి తీసికొనుట వారిని పీడించి వంచించుటయే అగునని గాంధీజీ అభిప్రాయము.

రాట్నమే అహింసాత్మకమైన సాంఘిక ఆర్థిక విప్లవములో కొత్త సంఘమును సృష్టించగలదని మహాత్మాజీ చరఖా గురించి ప్రతిపాదించిన నాలుగవ సిద్ధాంతము. దీని తత్వమే ప్రభుత్వముతో సంబంధిత లేని సంఘమును పేర్మపూరితమైన బంధువల్ల సృష్టించి, రాష్ట్రపాలనతో సంబంధములేని ప్రత్యేక విశిష్టతగల సర్వోదయముగా పరిణమించెను.

ఈ నిశ్చయముగా ఖాదీయొక్క విశిష్టత 19 నుండి 1920 వరకు మహాత్మాగాంధీ అనేక విధములుగా ఆయా పరిస్థితులనుబట్టి వ్యాఖ్యానముగా ప్రతిపాదించి చరఖాసుగురించి ఆయనయొక్క అంతర సందేశము "ఎందుకు, ఏల, ఖాదీ" అను సమావేశమున, సకృత్సన్నముగా చర్చించబడినది

చరఖా, ఖాదీ, పవిత్ర సూచనలు, దాని భవిష్యత్తుకు గాంధీ మహాత్ముని నీలువామా అయియుండెను. చరఖా జయంతి సందర్భములో, భక్తి శ్రద్ధలతో, ఖాదీప్రచారం, భారతదేశము పట్ల, జాతీయత మహాత్ముని పట్ల ప్రజలయగల, మనిషిత విశ్వాసములు ప్రకటించి మహాత్ముని అహింసకు, సత్యమునకు, చిహ్నమైన చరఖాయొక్క జయంత్యుత్సవములు హైదరాబాదులో వివిధ సంస్థలు సంఘములతో కలసి జయప్రదము సాగించవైనది.

